శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ఇక నుంచి హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తా

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- హోటళ్ల పరిసరాలు, వంట గది అత్యంత పరిశుభ్రంగా ఉండాలి
- మాంసాన్ని నిల్వ చేసినా, గడువు తీరిన పదార్థాలను వినియోగించినా హోటళ్ళను సీజ్ చేస్తాం
- ఒకసారి వినియోగించిన నూనెను మళ్ళీ వాడరాదు
- నిబంధనలు పాటించకుంటే హోటళ్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరిక
- నగరంలోని హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ అజితా వేజెండ్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త నగరంలోని హోటళ్ళను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని ఎవరైనా నిబంధనలు అతిక్ర మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ రియాజ్, బసోటో హోటళ్లను తనిఖీ చేసి ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రియాజ్ హోటల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బిర్యానీని స్వయంగా పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న చికెన్‌ను ప్లాస్టిక్ కవర్లలో ఉంచకూడదని, పెరుగు ప్యాకెట్ ఎక్స్పైరీ డేట్ గడువు ఒక్కరోజుతో ముగుస్తుంటే ఇంకా ఎందుకు వాడకుండా ఉంచారని నిర్వాహకులను ప్రశ్నించారు. పెరుగును ఉదయాన్నే తీసుకొచ్చామని సాయంత్రం వంటకానికి వినియోగిస్తామని నిర్వాహ కులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్ళ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబం ధనలను తప్పకుండా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన తాజా ఆహార పదార్థాలను అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా నిల్వ ఉంచకూడదని సూచించారు. ప్రధానంగా హోటల్లో పరికరాలు, వంటగది, భోజన శాల అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని ఆదేశించారు. మాంసాన్ని నిల్వ ఉంచినా, వినియోగదారుల నుంచి హోటళ్ళపై ఏ ఒక్క ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటల్ రియాజ్, బసట హోటళ్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంప్రూవ్మెంట్ నోటీసులను జారీ చేశారు. రెండు వారాల్లోగా హోట ల్‌లను పరిశుభ్రంగా, పరిసరాలను, వంటగదిని అత్యంత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వర రావు, తూనికల కొలతల అధికారి ఐజాక్,ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన మంత్రి నారాయణ

నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభా తవార్త -వైద్యం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అయోమయంలో పడిన బాధితులకు అండగా నిలిచి నేనున్నాననే భరోసా కల్పించారు. నెల్లూరు సిటీ 45వ డివిజన్ నక్కలోళ్ళ సెంటర్‌లో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగింది. బొమ్మలదుకాణం అగ్నికి ఆహుతిఅయి పోయింది.వ్యాపారం కోసం తెచ్చిపెట్టిన బొమ్మలన్నీ బూడిదైపోయాయి. జీవనాధారం కోల్పోవడంతో వీధినపడ్డ బాధితులు దిక్కుతోచని అయోమయంలో పడిపోయారు. తనకార్యాలయం ద్వారా సమాచారంతెలుసుకున్న మంత్రి నారాయణ వెంటనే స్పందించారు. టీడీపీ నేతలను సంఘటనా స్థలానికి పంపి బొమ్మలదుకాణం నడుపుతున్న బాధితులకు భరోసా కల్పించారు. తక్షణ సాయం కింద తన సొంత నిధి నుంచి రూ.20వేలు ప్రకటించారు. మంత్రినారాయణ సింగపూర్ అధికారిక పర్యటనలో ఉండటంతో మంత్రి తరుపున నగదును టీడీపీ నేతలు బాధితులకు అందించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇతర పరిహారాల కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సుజన్, శ్రీనివాసులురెడ్డి, నాగేంద్ర రోజ్‌మేరి, వీరు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు మంత్రి ఆనంను ఆహ్వానించిన ఎమ్మెల్యే

రాపూరు,ఏప్రిల్24ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి ఈ నెల 27 నుండి మే నెల 13 వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ శుక్రవారం ఆహ్వానించారు. నెల్లూరులోని ఆనం నివాసానికి ఆలయ ఇన్‌చార్జ్ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, వేదపండితులు, ఫెస్టివల్ కమీటీ సభ్యులు చెన్ను తిరిపాల్ రెడ్డి, పీర్ల సోమయ్య,ఇతర సభ్యులతో కలసి వెల్లిన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆందజేసి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఆలయ ప్రధానార్చకులు పెంచల పెంచలయ్య స్వామి వేదపండితులతో కలసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి శేషవస్త్రాన్ని, తీర్ధ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కేశవ చౌదరి తదితరులున్నారు.

కనకదుర్గమ్మ సన్నిధిలో భక్తి శ్రద్ధలతో పల్లకీసేవ

బుచ్చి ఏప్రిల్ 24 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని దుర్గానగర్‌లో వెలసియున్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో శుక్రవారం పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని పరిమళ పుష్పాలతో అలంకరించారు. పల్లకీ సేవ అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కోట లక్ష్మీనారాయణ, సీతామహాలక్ష్మి మరియు వారి కుటుంబసభ్యులు పల్లకీసేవలో సౌందర్యలహరి పారాయణంలో పాల్గొని తరించారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవాధ్యక్షులు పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు , పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు, వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షులు కత్తుల చెంగలరాయుడు దంపతులు, కమీటి సభ్యులు, దుర్గానగర్ సేవాభక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎస్‌కెఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్

గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త స్థానిక ఎస్.కే.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గత రెండు నెలలుగా విద్యార్థులను ఫీజుల పేరుతో రకరకాలుగా వేధిస్తున్న ప్రిన్సిపాల్ సింహాద్రిని సస్పెండ్ చేస్తూ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తనే ప్రిన్సిపాల్ సస్పెండ్‌కి కారణం అని పలువురు తెలిపారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఎస్పి

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల,"డయల్ యువర్ యస్.పి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శుక్రవారం జరిగే ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది నేరుగా ఫోన్ ద్వారా తమ సమస్యలను యస్‌పికి తెలియజేసే అవకాశం కల్పించబడింది. నేటి కార్యక్రమంలో 21 మంది పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. యస్.పి వారి బదిలీలు, సెలవులు, మెడికల్ బిల్లులు, సస్పెన్షన్ రివోక్ అభ్యర్థనలు, ఇతర పరిపాలనా అంశాలపై స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ, డీపీవో విభాగాల సూపరింటెండెంట్స్, ఎస్‌బి 2 సీఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాలకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్రబాబు నాయుడు

మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానున్న కోవూరు
పట్టణ స్థాయి వసతుల కల్పనే లక్ష్యం
కిసాన్ సెజ్‌కు పూర్వవైభవం..
టాటా వంటి దిగ్గజ కంపెనీల రాకతో యువతకు భారీగా ఉపాధి.
ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమలు వస్తున్నాయి,
ఉద్యోగాల కోసం యువత వలసలు వెళ్లక్కర్లేదు.
నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణకై విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నాం.
ఎండ తీవ్రత నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం.
కోవూరు పర్యటనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ.. కేవలం 22 నెలల పాలనలోనే అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నామన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు పంచాయతీలోని 17వ మరియు 18వ వార్డుల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని, ఆ పరిస్థితులను చక్కదిద్దుతూ ప్రతి గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు, డ్రైన్లు,స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఒక్క కోవూరు పంచాయతీలోనే 2 కోట్ల33 లక్షలతో 56 అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని క్లీన్ కోవూరు కార్యక్రమంలో భాగంగా బాపన కాలువ సిల్ట్ క్లియరెన్స్ చేపట్టామని వివరించారు. పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణంతో దశాబ్దాల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని త్వరలోనే మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కానున్న కోవూరులో పట్టణ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భాంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు.గత 30 ఏళ్లుగా నిలిచిపోయిన ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూటమి ప్రభుత్వం కదలిక తెచ్చిందని టాటా వంటి దిగ్గజ కంపెనీలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్ లాంటి భారీ పరిశ్రమ రానుందని తద్వారా యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె ప్రకటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహ కారంతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో గుమ్మళ్ళ దిబ్బ, పాటూరు చేనేత కార్మికుల కోసం మినీ క్లస్టర్ సాధించామని దీనివల్ల 200 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పేదల ఆకలి తీర్చే కోసం అన్నా క్యాంటీన్ అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలో 61 మందికి రూ. 73 లక్షల ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, లోకేష్ ఆధునికత, పవన్ కళ్యాణ్ కార్యదక్షతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కొనియాడారు. సూపర్ సిక్స్ హామీలైన దీపం2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజాహిత పాలన అందిస్తున్నా మని, సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, ఏపీఎం సుబ్బరాజు, సీసీలు మురళి, రాము, పార్టీ నేతలు మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తాటిపర్తి విజయారెడ్డి, వై. రమణారెడ్డి, సుబ్బానాయుడు, కోదండరామ స్వామి దేవస్థాన నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గాదిరాజు సుధాకర్‌రావు,అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, వై. వెంకటరమణమ్మ, బాలరవి, ఎన్. వెంకట్,ఎం. సుధాకర్, దారా విజయ్‌బాబు, జాన్సన్, వై. మదన్‌రెడ్డి, సాయిరెడ్డి, సాయి జయంత్‌రెడ్డి, గురు మహేష్, వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఫ్రీ సిటీగా చేయడానికి అందరూ సహకరించండి

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఒ.నందన్ నెల్లూను నగ రాన్ని పోస్టర్ ఫ్రీ సిటీగా చేయడంలో అం దరూ భాగస్వాములు అవ్వాలని శుక్ర వారం ఒక ప్రకటన ద్వారా నగర ప్రజ లను కోరారు. కమిషనర్ వైఒ.నందన్ నెల్లూరు నగరాన్ని సుందరంగా మరియు పోస్టర్ ఫ్రీ సిటిగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ శ్రీకారం చుట్టిందని నగరంలో నగరపాలక సంస్థ ముందస్తు అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు డైవెడర్లు మధ్యలో హోర్డింగ్స్ గోడలపై అంటించిన పోస్టర్లను తక్షణమే తొలగించాలని సిబ్బందిని దేశించారు.

ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయండి కమిషనర్ వైఓ.నందన్

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ కమిషనర్ వైఒ.నందన్ పట్టణ ప్రణాళిక విభాగం సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకంపై అనధికార లేవుట్ల యజమానులు, అనధికార లేవుట్ల పాట్లు కలిగిన యజానులు నుంచి అందుకొన్న ధరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ పథకాల అమలపై సచివాలయాల వారీగా వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులను సూచించారు. నక్ష సర్వే ప్రాజెకుటకు అత్యంత ప్రాధాన్యత కేటాయించి ప్రతి ఒక్కరు నిర్దేశించిన గృహాలకు సర్వేను క్రమం తప్పకుండా ప్రతిరోజూ చేపటాటలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నక్ష సర్వే ప్రాజెక్టు ద్వారా ప్రజలకు కలిగిఏ ఉపయోగాలను వివరించి సంపూర్ణ సహకారాన్ని అందుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు, కాలువులను ఆక్రమిస్తే ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, ఏసిపిలు వేణు, సతీష్, సూపరిండెట్ ప్రవీన్, టిపిబిఓలు వార్డుసచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కావలి నూతన డిఎస్‌పిని కలిసిన అమర

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : కావలి నూతన డిఎస్‌పి వాక వెంకటరమణను ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి 3వ క్లస్టర్ కోకన్వీనర్ అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి ఆయనను శాలువాలతఘనంగా సత్కరించి తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.అనంతరం పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఏప్రిల్24 ప్రభాతవార్త: మండలం లోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 58.021టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 0 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం97.713మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

వెయ్యేళ్ల సిద్దేశ్వరాలయానికి పూర్వ వైభవం

- చోళుల కాలపు చారిత్రాత్మక ఆలయం అభివృద్ధికి భారీ ప్రణాళికలు
- కృష్ణపట్నం శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వరాలయ పునర్నిర్మాణానికి మంత్రి ఆనం సంకల్పం
- ప్రజలందరూ దైవ సేవలో భాగస్వామ్యం కావాలి
- ఆలయ పునర్నిర్మాణం పై మంత్రి ఆనం సమీక్ష

ముత్తుకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: కృష్ణపట్నంలో దేవతలు నిర్మించిన చారిత్రాత్మక సిద్దేశ్వరాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని సంకల్పించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. వెయ్యేళ్ల క్రితం చోళులు నిర్మించిన ఈ ఆలయాన్ని నెల్లూరు జిల్లాకే తలమానికంగా నిలిచేలా పునర్నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలో ఉన్న అత్యంత ప్రాచీన శ్రీ కామాక్షిదేవి సమేత సిద్దేశ్వరాలయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పురావస్తుశాఖ చీఫ్ మునిరాజారెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు, దేవాదాయశాఖ అధికారులు, స్థానిక నేతలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో కలిసి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన మ్యాపులను కూడా పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాపునర్నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో మంత్రి సమీక్షించారు. తొలుత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అనంతరం రూ. 35 లక్షలతో ప్రహరీ, రూ. 55 లక్షలతో అర్చక వసతి గృహం, రూ. 1.05 కోట్లతో కళ్యాణ వేదిక, రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి శంకుస్థాపన చేసారు. **అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ** వెయ్యేళ్లకు పైగా ఘన చరిత్ర గల ఈ అపురూప ఆలయాన్ని పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 10, 11వ శతాబ్దాల మధ్య చోళులు నిర్మించిన ఈ ఆలయంలో ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా, శిల్పకళా నైపుణ్యం చెక్కుచెదరకుండా యథాతథంగా పునర్నిర్మాణం చేపట్టేందుకు కేంద్ర, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ అధికారులు, దేవాదాయశాఖతో కలిసి అధ్యయనం కొనసాగుతున్నదని చెప్పారు. పూర్వీకులు అందించిన ఈ గొప్ప వారసత్వ సంపదను అత్యంత అపురూపంగా కాపాడుతూ పునర్నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందిస్తామని, సంకల్పబలం, కార్యసిద్ధితో పనులు పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్యం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 6170 ఆలయాలకు ప్రతినెలా ఒక్కో ఆలయానికి రూ. 10వేలు చొప్పున అందిస్తున్నామని, ఈ పథకానికి సంవత్సరానికి రూ.74 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అలాగే 706 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.832 కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. టిటిడి ఆర్థిక సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 5వేల పైగా శ్రీవాణి భజన మందిరాలను గ్రామాల్లో నిర్మిస్తున్నామని, రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.40 లక్షలతో మూడు విభాగాలుగా మంజూరు చేస్తున్నామని వివరించారు. ప్రతి ఆలయంలో నిత్య పూజాకార్యక్రమాలు జరుగుతూ, భక్తులతో కళకళలాడేలా చర్యలు తీసుకుంటున్నామని, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా **సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ** మరికొన్ని శతాబ్దాల పాటు సిద్దేశ్వర స్వామి ఆలయం దేదీప్యమానంగా విరాజిల్లేలా పునర్నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిబద్ధతతో ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్ తరాలకు ఈ ఆలయ ఖ్యాతిని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కోట్లాది రూపాయలతో ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కేంద్ర పురావస్తుశాఖ అధికారులు కూడా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. కేంద్ర పురావస్తుశాఖ చీఫ్ మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రాచీన దేవాలయాల విశిష్టతను కాపాడుకోవడం మనందరి భాధ్యత అన్నారు. ఏ దేవస్థానాన్ని కూడా కూల్చకుండా పున:నిర్మిస్తున్నామన్నారు. సిమెంట్ వాడకంతో ఆలయాల లుక్ పోతోందని, అందువల్లే ఏ ఒక్క పాత ఇటుకను తీయకుండా ప్రాచీన పద్ధతుల్లోనే నిర్మాణం చేపడతామన్నారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఆలయాలను ఇదే విధంగా నిర్మించామని, కృష్ణపట్నం శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని 10 శతాబ్ధంలో చోళులు నిర్మించారన్నారు. ఆ తర్వాత కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులందరూ ఆలయ విశిష్టతను కాపాడుకుంటూ వచ్చారన్నారు. మరో 600 - 700 ఏళ్ల భావితరాలు ఇక్కడ పూజలు చేసుకునేలా ప్రాచీన పద్ధతుల్లో ఆలయ పున:నిర్మాణం చేస్తామన్నారు. అందరి సహకారంతో ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తెస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కోట్లాది రూపాయలు ఆలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాల ప్రాచీనత దెబ్బతినకుండా పూర్వ వైభవం తీసుకురావడానికి తమ శాఖ కృషి చేస్తున్నదని, ఇప్పటికే సింహాచలం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, అలిపిరి ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇదే విధంగా సిద్దేశ్వరాలయాన్ని కూడా ప్రాచీనతను కాపాడుతూ పునర్నిర్మిస్తామని చెప్పారు. తొలుత సమీపంలోని వేణుగోపాల స్వామి ఆలయాన్ని కూడా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణాపట్నం ఆలయాల ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఈఓ గిరికృష్ణ, మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, సొసైటీ ఛైర్మన్ పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదూరు రామ్ ప్రతిప్ కుమార్ రెడ్డి, సర్వేపల్లి ఐటిడిపి నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు, స్థానిక నాయకులు కోదండయ్య, రాష్ట్ర దేవాదాయశాఖ అధికారులు, స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నామినల్ మస్టర్ రోల్ కార్మికుల వేతనాల పై కలెక్టర్ సమీక్ష

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన, 2026 - 27 సంవత్సరంకు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేయుచున్న నామినల్ మస్టర్ రోల్ కార్మికుల వేతనాలను నిర్ణయించుట కొరకు జిల్లా కనీస వేతనముల కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప కార్మిక కమిషనరు, జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్ వర్క్స్ శాఖల జిల్లా అధికారులు పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో 2026 - 27 సంవత్సరంకు ఈ క్రింది విధంగా నామినల్ మస్టర్ రోల్ కార్మికుల వేతనాలను నిర్ణయించడమైనది. అన్స్కిల్ ఒక రోజుకు 615, సెమీ స్కిల్ ఒక రోజుకు 735, స్కిల్డ్ ఒక రోజుకు 870, హై స్కిల్ 990 నిర్ణయింపబడిన వేతనములతో మునిసిపాలిటీ పరిధిలో పనిచేయుచున్న కార్మికులకు అదనంగా 20 శాతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేయుచున్న కార్మికులకు అదనముగా 25 శాతం చెల్లించవలెనని నిర్ణయించడమైనది. ఈ సందర్భంగా ఉప కార్మిక కమిషనర్ సిహెచ్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సంగం తహసిల్దారు సోమ్లానాయక్ దంపతులకు ఘన సన్మానం

సంగం ఏప్రిల్ 24 ప్రభాతవార్త సంగం తహసిల్దారుగా పనిచేస్తు డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతి పొందిన బి.సోమ్లానాయక్‌ని ఘనంగా సన్మానించారు .సంగంలోని స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమ్లా నాయక్ దంపతులను ఘనంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఇం చార్జి తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ షాలెట్ పలువురు సోమ్లానాయక్ సేవల నుకొని యాడారు. సోమ్లానాయక్ ఎంతో సౌమ్యులని, విధినిర్వహణలో అనేక సార్లు ఉన్నతాధికారుల చేతప్రశం సలు అందుకున్నారని అన్నారు. అలాగే ఎన్నో అవార్డులు కూడా అందుకున్నారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, నాయకులు, పలుశాఖల అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చాగణంలో మెగా కంటి వైద్య శిబిరం

సైదాపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని చాగణం గ్రామ సచివాలయంలో వెంకటాచలంలో ఉన్న స్వర్ణ భారత ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిటి కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు దయాసాగర్ సుమారు 53మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.వారిలో 18మందికి కంటి శుక్లాలు ఉండటంతో వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అనూబ్ బాబు, టీడీపీ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, కందాటి జయరాఘవరెడ్డి, కందాటి రాఘవేంద్రరెడ్డి, బద్వేలు జనార్ధన్‌రెడ్డి, మంకు సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

జెండాదిబ్బ పంచాయితీలో పంచాయతీరాజ్ దినోత్సవం

సంగం ఏప్రిల్ 24 ప్రభాతవార్త : సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో ఘనంగా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సచివాల యంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి ప్రజా సమస్యలు ,సంక్షేమ పథకాల అమలు,మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.గ్రామస్తులు త్రాగునీటి సమస్య, రహదారులు మరమ్మత్తులు, డ్రైనేజి వ్యవస్థ, వీధిదీపాలు, పింఛన్లు, రేషన్ సరఫరా,పారిశుద్ధ్య తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. ప్రజల ప్రస్తావించిన ప్రతి సమస్యను సమోదు చేసి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బంది హామి ఇచ్చారు. గ్రామాభి వృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెండాదిబ్బ, అరవపాళెం ప్రాంతాలకు చెందిన టిడిపి సినీయర్ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు. టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పర్వతాల వెంకటరత్నం, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, స్కూల్ వైస్ చైర్మన్ మైనార్టీ నాయకుడు సయ్యద్ సలాం, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి తాలూరు కిషోర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ప్రజలతో ఉంటామని గ్రామాభివృద్దే తమ లక్ష్యమని నాయకులు పేర్కున్నారు. ప్రజలు కూడా గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

మున్సిఫల్ ఆఫీస్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ

బుచ్చి ఏప్రిల్ 24 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ ఆఫీస్ భవన నిర్మాణ పనులను చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,నూతన కమీషన్ చిన్నబాబు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. కార్యాలయ భవన నిర్మాణం ఏస్టేజికి వచ్చింది వారు కాంట్రాక్టర్ శేషయ్యతో చర్చించారు. ఈకార్యక్రమంల కమీషనర్ ఇనుమల చినబాబు, కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, కత్తి శ్రీదేవి, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, కాంట్రాక్టర్ శేషయ్య తదితరులున్నారు.

నెల్లూరు 2 రోజుల పర్యటనలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ (ఉప సభాపతి) కే. రఘురామకృష్ణ రాజు ఈ నెల 25, 26 తేదీలలో నెల్లూరులో పర్యటించనున్నారు. 25న తేదీ సాయంత్రం 4.45 :గంటలకు తిరుపతి ఎయిర్పోర్ట్ రేణిగుంట నుంచి బయలుదేరి సాయంత్రం 6:45 గంటలకు నెల్లూరు సౌత్ రాజుపాలెంలోని ఆనం వెంకటరమణారెడ్డి గృహానికి చేరుకుంటారు అదే రోజు రాత్రి 8:20 గంటలకు ఆనం వెంకట రమణారెడ్డి గృహం నుండి బయలుదేరి రాత్రి 8:30 గంటలకు డిఆర్ ఉత్తమ హోటల్, నెల్లూరు చేరుకొని రాత్రి బస చేస్తారు. 26న తేది ఉదయం 8:30 గంటలకు డిఆర్ ఉత్తం హోటల్ నుంచి తిరుపతి రేణిగుంట ఎయిర్పోర్ట్‌కు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఓ ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్‌చే మలేరియా నివారణ బ్యానర్లు, గోడపత్రికలు ఆవిష్కరణ

- ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణ - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : ఈ నెల 25న (శనివారం) నిర్వహించనున్న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నందు తన ఛాంబర్ నందు మలేరియా నివారణకు సంబంధించిన బ్యానర్లు, గోడపత్రికలు, కరపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. 2030 సంవత్సరానికి మలేరియా నిర్మూలనే అంతిమ లక్ష్యంగా ఇప్పుడే మనం సాధించగలం - ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో సబ్ యూనిట్ అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు, పాంప్లెట్ల పంపిణీ ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.అంశుదర్, ఇంచార్జి ఏఎంఒ ఓ.జయరాం, వివిధ సబ్ యూనిట్ అధికారులు, డీఎంఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్క అడ్డురావడంతో బైక్ ప్రమాదం

నెల్లూరు క్రైం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త: రహదారిపై అకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో బైక్ నియంత్రణ కోల్పోయి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన నెల్లూరు రూరల్ మండలం నరుకూరు - యాగర్ల సెంటర్ రోడ్డులో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిరుపతి జిల్లా, వాకాడు మండలం, జమీన్ కొత్తపాలెం గ్రామానికి చెందిన ఎంబేటి మస్తానయ్య (37) ప్రస్తుతం నెల్లూరు రూరల్ పరిధిలోని కొత్తకాలువ సెంటర్ వద్ద నివాసం ఉంటున్నాడు. గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మస్తానయ్య తన మోటార్ సైకిల్ (ఏపి 39 ఎల్ఎక్స్ 1465) పై నరుకూరు సెంటర్ వద్ద టిఫిన్ తిని తిరిగి వస్తున్నాడు. రాయల్ ఎస్టేట్ సమీపంలో చీకటి కారణంగా రోడ్డు సరిగా కనిపించకపోవడం, అదే సమయంలో ఒక కుక్క అకస్మాత్తుగా బైక్‌కు అడ్డు రావడంతో మస్తానయ్య వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. వేగంగా వెళ్లి రోడ్డు పక్కనే ఉన్న సిమెంట్ బ్లాక్‌ను బలంగా ఢీకొట్టడంతో మస్తానయ్య కిందపడిపోయాడు. ఘటనా స్థలంలోనే మృతి: ఈ ప్రమాదంలో మస్తానయ్య తలకు తీవ్రమైన రక్తగాయాలు కావడంతో పాటు, ఛాతి భాగంలో అంతర్గత గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే, అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరీక్షించగా, మస్తానయ్య అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని పెదనాన్న ఎంబేటి పెంచలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదంతో మస్తానయ్య స్వగ్రామం, కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

70వ సారి రక్తదానం చేసిన కండ్లగుంట

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :సోమశిలప్రాజెక్టు మాజీ ఛైర్మెన్ టిడిపి సీనియర్ నాయకులు కండ్లగుంట మధు బాబునాయుడు కావలి రెడ్‌క్రాస్‌లో శుక్రవారం 70వ సారి రక్తదానం చేసి మరోసారి తన సేవాభావాన్ని చాటుకొన్నారు. సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావంతో నిరంతరం రక్తదానం చేస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. రక్తదానం మహాదానం అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మధుబాబు నాయుడుకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సేవ యువతకు స్పూర్తిగా నిలిచి మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరుతున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంత మేలు చేస్తాయని మదుబాబునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రపంచ పశువైద్యుల దినోత్సవం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్యుల దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు పడారుపల్లిలోని ఆర్వీఎస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నేడు ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో క్రీడా సంబరాల విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన వెటర్నరీ వైద్యులను, సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా సాంస్కృతి కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ ఆఫీసర్స్ సర్వీస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈవేడుకలను విజయవంతంగా నిర్వహించనున్నార్చు

ప్రత్యేక ఆకర్షణగా దేవతామూర్తుల విద్యుత్ దీపాల నమూనాలు



నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థాన బ్రహ్మోత్సవాల సందర్భంగా వేదగిరిపై వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీప దేవతామూర్తుల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వివిధ వర్ణాల దీప కాంతులు ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ నమూనాలు స్వామివారి దేవస్థానానికి మరింత శోభను తెచ్చి పెట్టాయి.

పంచాయతీ రాజ్ వ్యవస్థతో మెరుగైన సేవలు

ఉదయగిరి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం ప్రత్యేకఅధికారి ఎస్.మోహన్‌రావు అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. అనంతరం మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి సందేశంను చదివి వినిపించడం జరిగింది.పంచాయతీ రాజ్ దినోత్సవం గురించి అవగాహన కల్పించడం జరిగింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి సమీక్షించడం జరిగింది. అనంతరం గ్రామ పంచాయతీ సొంత ఆర్థిక వనరులు పెంపుదల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, టీడీపీ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల బాబు, మట్ల రామయ్య, ఉదయగిరి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వింజమూరు ప్రభుత్వ వైద్యశాల పనితీరు అమోఘం

- రోగులకు మెరుగైన సేవలపై వక్తల ప్రశంసలు

వింజమూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : స్థానిక వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు ఎంతో ప్రశంసనీయమని పలువురుప్రజా ప్రతినిధులు, ప్రముఖులు కొనియాడారు. ప్రస్తుత కాలంలో సామాన్యులు సైతం ప్రైవేటు ఆసుపత్రుల బాట పడుతున్న తరుణంలో ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో ఇక్కడికి వస్తున్న రోగులకు వైద్యులు అంకితభావంతో సేవలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగి తిరుపతిరెడ్డి తన సతీమణిని ప్రసవం నిమిత్తం వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, వైద్యులు తక్షణమే స్పందించి మెరుగైన వైద్యం అందించి కాన్పును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాస్పిటల్ డీడీవో కార్తీక్ గైనకాలజిస్ట్ శ్వేతాను ఎంపీపీ వనిపెంట హైమావతి, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని వైద్య బృందాన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆసుపత్రి వైద్యులకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను చిన్న చూపు చూడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ఇక్కడ సౌకర్యాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారు. నమ్మకంతో వచ్చిన వారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్న డాక్టర్లను సిబ్బందిని ఈ సందర్భంగాపలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

వింజమూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ వనిపెంట హైమావతి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రామారావు హాజరయ్యారు. ముందుగా మహాత్మాగాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామ స్వరాజ్యమే దేశ సౌభాగ్యం అన్న గాంధీజీ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనిపెంట హైమావతి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలోనే దేశాభివృద్ధి దాగి ఉందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిగి, నేరుగా ప్రజలకే సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభల ప్రాముఖ్యతను, పంచాయతీ రాజ్ దినోత్సవం యొక్క విశిష్టతను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బంది, ప్రజల భాగస్వామ్యం కీలకమని డిప్యూటీ ఎంపీడీవో రామారావు సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వనిపెంట వెంకట స్బూరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురై హజరత్తయ్య మృతి

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :కావలి రూరల్ మండలం తాళ్ళపాలెం హరిజనవాడకు చెందిన కప్పల హజరత్తయ్య(58) మృతి చెందడం జరిగింది. కుటుంబసభ్యులు సమాచారం మేరకు హజరత్తయ్య మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ఈయన శుక్రవారం కావలి వెంగళరావునగర్‌కుచెందిన పబ్బిశెట్టి బాలసుబ్రమణ్యం ఇంటి వద్ద బేల్దారి పనులు చేయుటకు వెళ్లడం జరిగిందని విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. పొట్టకూటికోసం కూలిపనికి వెళ్ళి మృతి చంఎదడం భాదాకరమని పలువురు కన్నీటిపర్యాంతమైనారు. తగిన సాయం అందించాలని కోరారు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పిల్లలకు వివాహమైనట్లు తెలిపారు.

నేను వేసిన లేవుట్‌పై దుష్ప్రచారం తగదు

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :నేను వేసిన లేవుట్‌పై దుష్ప్రచారం తగదని కావలి పట్టణానికి చెంఇన రియల్టర్ బుర్ల శ్రీదర్‌రెడ్డి తెలిపారు. స్థానిక జమున కాంప్లెక్స్‌లోని శ్రీదర్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ మండలం ఆముదాల దిన్నె వద్ద లేవుట్ వేయం జరిగిందని తెలిపారు. ఆ లేవుటవ్‌పై కొందరు వాస్తవాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వైసిపిలో అక్రమాలు చేసిన కొందరు రియల్టర్లు ప్రస్తుతం టిడిపిలో చేరి ప్రజల నెత్తిన సెటగోపం పెట్టెందుకు సిద్దంగా ఉన్నారని తెలపడం జరిగిందన్నారు. నేను వైసిపిలో ఎటువంటి లేవుట్లు వేయలేదన్నారు. ఎమ్మెల్యే సామాజికవ వర్గానికి చెందిన వ్యక్తి ఎటువంటి అక్రమణలు లేకుండా 16ఎకరాల లేవుట్ వేసి ప్లాట్లను అమ్ముతున్నారని తెలిపారు. 16ఎకరాలు కాదని 12ఎకరాలు మాత్రమేనని నుడా అనుమతులుకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. నీటిపారుదల కాలువలను సైతం లేవుట్‌లో కలిపి వేసుకున్నాడని తెలిపారు. లేవుట్లల నీటిపారుదల కాలువలను కలుపుకొని ఉన్న ఎవరికైనా ప్లాట్లను అమ్మినట్లు రుజువు చేసేత మొత్తం లేవుట్‌ని వదులుకొని వెళ్ళడానికి సిద్దంగా ఉన్నానన్నారు. దుష్ప్రచారాలు చేసేటప్పుడు అన్నింటిని విచారించి చేయాలన్నారు.

బొగ్గు దిబ్బల వద్ద బోరుకు మరమ్మత్తులు

బిట్రగుంట ఏప్రిల్ 24 ప్రభాతవార్త మండలంలోని విశ్వనాథరావుపేట నుండి బోగోలుకు పోయే మార్గంలో మధ్యలో ఉన్న బొగ్గుదిబ్బల వద్ద మరమ్మత్తులు గురైన బోరుకు శుక్రవారం విశ్వనాథరావుపేట పంచాయతీ సిబ్బంది మరమ్మత్తులు నిర్వహించారు. వీరికి మాజీ సర్పంచ్ గందూరు మంజుల భర్త సీనియర్ నాయకుడు గందూరి శ్రీనివాసులు కూడా సహాయ సహకారాలు అందించారు

నృసింహుని బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కురుగోండ్లకు ఆహ్వానం



పెంచలకోన(రాపూరు),ఏప్రిల్24ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను శుక్రవారం ఫెస్టివల్ కమిటీ సభ్యులు చెన్ను తిరిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు, ఆలయ అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆలయ ప్రధానార్చకుడు పెంచల పెంచలయ్య స్వామి, ఎమ్మెల్యేకు వేదమంత్రాల తోఆశీర వ్చనాలు అందజేసి స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేసి ఆయనను ప్రత్యేకంగా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారా యణ,ఫెస్టివల్ కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, అకలివలస గ్రామ మాజీ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, టిడిపి నాయకుడు నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి తదితరులున్నారు.

వైభవంగా శ్రీసీతారామస్వామి కళ్యాణ మహోత్సవం భారీ అన్నదాన సంతర్పణ నిర్వహించిన మండవ

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : కావలి ముసునూరు ఇందిరమ్మకాలనీలోని శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్దలత అంగరంగ వైభవంగా ఘనంగానిర్వహించడం జరిగింది. అర్చకులు వేద మంత్రాలతో సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుడపండగలా నిర్వహించడం జరిగింది. భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముసునూరు దిదివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండల వెంకట్రావు, వారి బంధువులు బోయపాటి వెంకట్రావు, అంజలి దంపతులు కోమటినేని మాల్యాద్రిలు ప్రజలకు, భక్తులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, సెక్రటరీ చెన్నారెడ్డి, కోశాధికారి మండల వెంకట్రావు సభ్యులు రమణయ్య, నల్లూరి శేషయ్య, శ్రీనివాసులు, చిలకపాటి పార్థసారధి తదితరులు పాల్గొని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది.

శ్రీవాసవి జ్యోతియాత్ర కావలికి రాక

కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం చారిటబుల్ ట్రస్ట్ వారు చెన్నై నుంచి పెనుగొండకు వెళ్ళి పెనుగొండ నుంచి శ్రీవాసవి కన్యకాప రమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని దర్శించు కొని అక్కడ నుంచి జ్యోతిని చెన్నైకి తీసుకొ నిపోవడం గత ఐదేళ్ళుగా జరుగుతోంది. ఆదివారం వాసవిజయంతి రోజు సుమారు 3వేల మందితో జ్యోతిని అమ్మవారి గుడికి తీసుకొని వెలుతామని చెన్నై ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. జ్యోతి పెనుగొండ నుంచి మార్గమద్యంలో తాడేపల్లిగూడెం, ఏలూరు హనుమాన్ జంక్షన్, కొత్తపట్నం మీదుగా శుక్రవారం కావలికి రావడం జరిగింది. ఈ పూజలకు విచ్చేసిన ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నైకు చెందిన దేవస్థానం చారిటబుల్ సభ్యులు బద్రినారాయణ, విక్రమ్, కన్నా, ప్రశాంత్, చరణ్, దేవరాజ్, రాహుల్, నిలీస్, వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు బచ్చు వీరస్వామి, ఉపాధ్యక్షులు అమర వేదగిరిగుప్తా, నల్లూరి రోశయ్య, యేల్చురు వెంకటరవి, బొగ్గవరపు సత్యసివిసి సత్యం, మట్లా మల్లికార్జున, మేమరావు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన స్వచ్ఛంద సంస్థలు



కావలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : స్వచ్ఛందసంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.బాష ఆధ్వర్యంలో కావలి వైకుంఠపురం పెంకుల ప్యాక్టరీ వద్ద ఆపద్బాందవ సేవాట్రస్ట్ అధ్యక్షులు దామ మదుసూ దన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని శుక్రవారం స్వచ్ఛందసంస్థల ప్రతిని ధులు సందర్శించి వారికి అందిస్తున్న సేవ లు, సౌకర్యాలు వసతుల నుపరిశీలించి అక్కడ ఉన్న వారిని విచారించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బాష, మీకోసం సేవాసంస్థ దిలీప్ కుమారులు మాట్లాడారు. దామ మధుసూదన్‌రావు ఆర్ఎంపిగా వైద్యవృత్తిని కొనసాగిస్తూనే రోజూ కనీసం ఒక పేదవారికి అయినా కడుపు నింపాలనే నినాదంతో కొంత వారి స్వీయ నిదులు కొంత దాతలు సహకారంతో ఎన్నో మంచి సమాజిక సేవా కార్యక్రమాలు, నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనేపత్యంలో ఎంతో మంది వయోవృద్దులు ఇంటివద్ద సరైన అలనాపాలన లేక ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. అటువంటి వారికి సాయం అందించాలని వృద్ధాశ్రమాన్ని అన్ని వసతులతో ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ మంచి అవకాశం అవసరం అయినవారు ఉపయగించుకోవచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ పౌండేషన్ ఎంపి ప్రసాద్‌రావు, ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటి రమణయ్య ఆపద్బాందవ సేవాట్రస్టు దామ మధుసూదన్‌రావు, జాగో సేవా సంస్థ జమీర్, టైమ్‌టు హెల్ప్ నందిపాటి రమేష్, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, ఘంటసాల రామచంద్రయ్య, వంటేరు మస్తానయ్య, క్యాంటిన్ సాయి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

మనుబోలు ఏప్రిల్ 24 ప్రభాతవార్త : విద్యుత్ పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలని ట్రాన్స్‌కో ఏఈ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మనుబోలు ట్రాన్స్‌కో కార్యాలయంలో విలేఖర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యుత్ తీగల తెగి పడినప్పుడు వాటిని తాకరాదన్నారు. గాలి పటాలు ఎగరవేసేటప్పుడు విద్యుత్ తీగలు ఉంటే తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.మోటార్ స్వీచ్‌చేతులతో వేసేటప్పుడు కాళ్ళకు చెప్పులు లేకుండా వేయరాదన్నారు. పొలాల చుట్టు విద్యుత్ కంచె విద్యుత్ కనెక్షన్‌ఇవ్వరాదని అన్నారు. విద్యుత్ ఘాతానికి గురైన వ్యక్తిని నేరుగా తాకరాదన్నారు. విద్యుత్ తీగలకు దగ్గరలో దుస్తులు ఆరవేయరాదన్నారు. విద్యుత్‌కి సంబందించి ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు 1912కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

డాక్టర్ సిఆర్ రెడ్డి సేవలు ఎనలేనివి

గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : డాక్టర్ సిఆర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో ఉన్న సిఆర్ రెడ్డి విగ్రహానికి ఆయన కుమార్తె డాక్టర్ రోహిణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాల ఏర్పాటు కొరకు డాక్టర్ సిఆర్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆడపిల్లలు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. డాక్టర్ మెహర్ మణి కళాశాలను ఎంతో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఇలాగే రాబోయే రోజుల్లో కూడా కళాశాలకు ఇంకా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదలకూరులో అవగాహన సదస్సు

– శక్తి యాప్ వినియోగంపై సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మహమ్మద్ హనీఫ్ దిశా నిర్దేశం

పొదలకూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : సమాజంలో మహిళలు, చిన్నారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసుశాఖ విస్తృతంగా చర్యలు చేపడుతోందని పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మహమ్మద్ హనీఫ్ తెలిపారు. జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు శుక్రవారం పొదలకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆపరేషన్ చిన్నారి తల్లి, శక్తి యాప్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీసులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల రక్షణలో "గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి స్పష్టంగా వివరించారు.అదేవిధంగా శక్తి యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై ప్రదర్శన ఇచ్చారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ హనీఫ్ మాట్లాడుతూ మహిళలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సబ్ డివిజన్ శక్తి యాప్ ఇంచార్జ్ సుబ్బారాజు, సభ్యులు శ్యాముల్, కానిస్టేబుల్ రంగయ్య, ఉమెన్ కానిస్టేబుల్ సుప్రియ, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్వీయగణన.. కానరాని స్పందన

కోట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : జిల్లాలో జనగణన హడావుడిగా మొదలైంది. జనాభా గణనలో గతంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించేవారు. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానం అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం నిర్వహించే జనాభా గణన (సెన్సస్) లేదా ఇతర సర్వేలలో ప్రజలు ఎన్యుమరేటర్ సహాయం లేకుండా అధికారిక పోర్టల్ ద్వారా కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చు.వీటికి సమాధానాలు కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, నివాసం ఉండే జంటలు, ఇంటి సదుపాయాలు, ఆదాయ వనరులు, విద్యార్హతలు, రేడియో, టివి, ఇంటర్నెట్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, వాహనాల వివరాలు నమోదు చేయాలి. మరుగుదొడ్డి, విద్యుత్ సౌకర్యం, వంట గ్యాస్.. ఇలా 33 అంశాలను పరిగణనలోకి తీసుకుని వివరాలు నమోదు చేయాలి. అన్నీ నమోదు చేశాక సేవ్ చేసుకుంటూ వెళితే చివరకు ప్రివ్యూ చేసుకుని సబ్మిట్ చేయాలని అడుగుతుంది. సబ్మిట్ చేయగానే 13 అంకెల ఐడి వస్తుంది. జనగణన నిర్ధారణకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లు స్వీయ నమోదు వివరాలను పరిశీలించి ధృవీకరిస్తారు.

కనిపించని ప్రచారం జనగణన ప్రక్రియపై ప్రచారం చేపట్టిన దాఖలాల్లేవు. ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, కళాకారులు తదితరుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. స్వీయగణన చేసుకునేలా ప్రచారం చేపట్టాల్సి ఉండగా, ఆ ఊసే లేకుండా పోయింది. ప్రజలకు వచ్చే సందేహాల నివృత్తికి, సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని తెలుస్తోంది.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

నెల్లూరు రూరల్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త : ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రజలకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిరాష్ట్ర ముఖ్య మంత్రివ నారా చంద్రబాబు నాయుడు యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం .రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో గుండ్లపాలెం పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్, కో క్లస్టర్ ఇంచార్జ్ విష్ణు ప్రియ, 26వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, 31వ డివిజన్ టిడిపి అధ్య క్షుడు కూకటి హరి బాబు యాదవ్,టిడిపి నాయకులు ఓబుల్ రాజు,ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

5వరోజు కొనసాగిన హుండీల లెక్కింపు

అనుమసముద్రంపేట, ఏప్రిల్24, ప్రభాతవార్త: ఏఎస్‌పేట దర్గాలో హుండీల లెక్కింపు 5వ రోజు శుక్రవారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారుల సమక్షంలో కొనసాగించారు. హుండీ నెంబర్ 1జి లెక్కించగా 20,27,380రూపాయల నగదు, 12.600మిల్లీ గ్రాముల బంగారం, 1కేజీ 127గ్రాముల వెండి, వచ్చిందని, హుండీ నెంబర్ 1హెచ్ లెక్కించగా 17,64,459రూపాయల నగదు, 500మిల్లీగ్రాముల బంగారం,758గ్రాముల వెండి వచ్చినట్లు దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. రెండు హుండీల్లో వచ్చిన నగదు 37,91,839రూపాయలు నగదును బ్యాంక్ అధికారులకు అప్పజెప్పి దర్గా ఖాతాలో జమచేశామన్నారు. శనివారం, ఆదివారం సెలవు దినాలు కావవడంతో బ్యాంక్ అధికారులు లెక్కింపుకు రానందున శని, ఆదివారాలు లెక్కింపును ఆపి తిరిగి సోమవారం నుండి లెక్కింపు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఇఒ తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ అధికారులు ఆదంషఫి, ఇబ్రహీం, రవూఫ్, మొహమ్మద్‌హుస్సేన్, ఖాజా మొహిద్దీన్, ఇన్స్‌పెక్టర్ ఖుదావన్, అలీబాష, వక్ఫ్‌బోర్డ్ సిబ్బంది, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారం చోరీ

కోట,ఏప్రిల్ 24 ప్ర భాతవార్త : కోట మండలం గూడలి పంచాయతీలోని ఊరి చివరిలో దుకాణం పెట్టుకుని వ్యాపారం చేసుకుంటున్న స్వరూప మెడలో బంగారు సరుడు చోరీకి గురైంది. ఆమేరకు బాధితరాలు కోట పోలీసులకు శుక్రవారం పిర్యాదు చేసింది. దీంతో ఎస్.ఐ.పవన్‌కుమార్ తన సిబ్బందితో ముమ్మరంగా గాల్లింపు చర్యలు చేపట్టారు. మెట్టు గ్రామం నుంచి ఇద్దరు వ్యక్తులు బైక్‌లో వచ్చి వాటర్‌బాటిల్ ను కొనుగోలు చేశారు. ఈక్రమంలో ఆమె బాటిల్ తీసి ఇచ్చే సమయంలో వారు ఆమె మెడలోని బంగారు సరుడును లాగారు. దీంతో ఆమెకూడా గట్టిగా తన సరుడును పట్టుకొవడంతో కొంత వరకు ఆసరుడు తేగిపోయింది. కొంత మేర ఆసరుడును ఆదొంగలు లాక్కొళ్లారు. ఆమేరకు వారు మెట్టు గ్రామం వైపు వేళ్లారు. దీంతో ఎస్ఐ పవన్ కుమూర్ ప్రతేక్య బృందాలు ఏర్పాటు చేసి సిసి పుటేజీల ఆధారంగా వారిని పట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆమేరకు నాయుడుపేట,చిట్టమూరు, ఓజిలి,వాకాడు మండలాల పోలీస్ స్టేషన్ల్లు కూడా సమాచారం ఇచ్చినట్లు ఎస్.ఐ .పవన్‌కుమూర్ తెలిపారు.

ఉద్యోగ నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ లిస్ట్ వెల్లడి

నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త – వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగ నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, వెబ్ సైట్‌లో పొందుపరిచిన ఫైనల్ మెరిట్ లిస్టును సరి చూసుకొని అభ్యంతరాలను తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్‌హెచ్‌ఎం నందు ఖాళీగా ఉన్న ఆడియోలజిస్ట్ కంస్పీచ్ థెరపిస్ట్, చైల్డ్ సైకాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఇటీవల కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్ సైట్‌లో పొందుపరిచిన మెరిట్ లిస్టును ఎస్‌పీఎస్‌ఎన్‌ఈఎల్‌ఎల్‌ఓఆర్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ లో అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు. నెల 25వ తేదీ ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అభ్యంతరాలను తెలియజేయాలన్నారు. అటు తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అందరికి అత్యాధునిక వైద్య సేవలు.. ప్రైవేటు వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలు ఉండాలి

నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త–వైద్యం నెల్లూరు పెద్ద ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ లేకపోవడం, ఆపరేషన్లకు అవసరమైన క్యాత్ ల్యాబ్ మంజూరైన ఏర్పాటు చేయకపోవడం, ఈసీజీలు తీయడం తప్ప ఆపరేషన్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఫిజియోథెరపీ వైద్య సేవలు పని వేళలు పెంచాలి, దంత వైద్యంను దంత వైద్యులు పంటి సమస్యలకు పూర్తి వైద్యం అందించాలి, అన్ని ప్రభుత్వ నగర , పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో 24/7 సేవలు, మౌలిక వసతులు అత్యాధునిక వైద్య పరికరాలు, రోబొటిక్ వైద్య సేవలు అందించాలి. ప్రజా సత్తా ఆధ్వర్యంలో ప్రజా సత్తా వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు అధ్యక్షతన శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల నందు సూపరింటెండెంట్ కే.మాధవిని ప్రజా సత్తా ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా కలిసి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులు, డాక్టర్లు కొంరత అందరికి అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు, ప్రైవేటు హాస్పిటల్ ధీటుగా నిర్వహించాలని కోరుతూ వినతపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పులగర శోభనబాబు మాట్లాడుతూ అందరికి అత్యాధునిక వైద్య సేవలను ప్రైవేటు వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో ఉండాలని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో అన్ని వర్గాల ప్రజలకు ప్రైవేటు వైద్యశాలలకు ధీటుగా ఓపీ సమయ వేళలు వైద్యుల వారి సేవలు, మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రతలు పాటించాలన్నారు. ల్యాబ్ పరీక్షలను సకాలంలో ఇచ్చి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అభిప్రాయపడ్డారు. కార్డియాలజిస్ట్ లేకపోవడం వలన గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పులగర ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్లకు అవసరమైన క్యాత్ ల్యాబ్ మంజూరైన ఏర్పాటు చేయకపోవడం, ఈసీజీలు తీయడం తప్ప ఆపరేషన్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు సమస్యలు పరిష్కరించాలని శోభన బాబు కోరారు. ఫిజియోథెరపి వైద్య వేళలు పెంచాలని, దంత వైద్యులు దంత సమస్యలకు పూర్తి వైద్యం అందించాలన్నారు. అవసరమైతే ప్రభుత్వం పూర్తిగా ఆరోగ్యశ్రీని నిలిపివేసి, రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలు కాపాడుటకు అన్ని ప్రభుత్వ నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల వైద్య సేవలు, మౌలిక వసతులు, అత్యాధునిక పరికరాలు, ల్యాబ్ వసతులు, రొబొటిక్ వైద్య సేవలు అందించి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు, నష్టాలకు, కష్టాలకు గురి కాకుండా పరిపూర్ణమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్య విస్తృత సేవలు విస్తరింపచేయాలని పులగర శోభనబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సత్తా నాయకులు డి.సామ్యేల్, యెందోటి సూఉబ్బయ్య, చిట్టిమూరి ఇందిరమ్మ, రాయపు నాగమణి, డి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంకు రైస్ కుక్కర్, నిత్యవసర వస్తువులు వితరణ

బిట్రగుంట ఏప్రిల్ 24 ప్రభాతవార్త బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రం లో అనాథల మధ్య శుక్రవారం నెల్లూరుకు చెందిన అనపల్లి వినోద్, భాగ్యశ్రీ దంపతులకు చెందిన కుమారుడు వర్షల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదరణ కేంద్రానికి రైస్ కుక్కర్ నిత్యవసర వస్తువులు వితరణగా అందజేసి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ భాగ్యశ్రీ లు అనాథలందరికి స్వీట్స్ పండ్లు అందజేశారు. వినోద్ మాట్లాడుతూ అనాదల మధ్య మా కుమారుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు ఆదరణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సంహాద్రి రావు భవాని లు వినోద్ భాగ్యశ్రీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాదిలో వేళ్లూనుకున్న అవినీతిపై విచారణ జరిపించండి...వైఎస్ఆర్‌సిపి

జలదంకి, ఏప్రేల్24, ప్రభాతవార్త: గ్రామీణ కుటుంబాల జీవనోపాదిని పెంపొందించడం లక్ష్యంగ అమలులో వున్న జాతీయ గ్రామీణ ఉపాదిహామి పదకం అమలు కూటమి ప్రభుత్వ ఏలుబడిలో అవినీతి తాండవిస్తుందని దానిపై విచారణ జరపాలని వైసిపి రాష్ట్ర పంచాయతి రాజ్‌వింగ్ కార్యదర్శి దేవరపల్లి రఘురామిరెడ్డి డిమాండ్ చేశాడు.స్థానిక మండల పార్టి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి పదక అమలు తీరుపై తీవ్రంగ మండిపడ్డాడు కూలీలకు పనుల కల్పన లోపబూయిష్టంగ వుండడం సహించరానిదని అన్నారు.ముఖ్యంగ కూలి డబ్బులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పనులుచేసిన పేదలు పస్తులుండాల్సిన స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తంచేశాడు.అంతేకాకుండ నిబందనల ప్రకారం పనులు జరిగేచోట మంచినీటి వసతి వంటివి సక్రమంగ ఏర్పాటు చేయక తూతుమంత్రంగ నెట్టుకు వస్తుండడం వల్ల కూలీలు ఆవేదన చెందుతున్నారని అన్నారు.ఇది అన్ని ప్రాంతాలలో నెలకొని పదక తీరు రోజురోజుకు తీసికట్టుగ తయారైందని విమర్శించాడు.ఇది ఇలానే కొనసాగితే సహించేదిలేదని హెచ్చరించాడు.పనులపై జరుగుతున్న సోషల్ ఆడిట్ అదికారపార్టి నేతల కనుసన్నల్లో నీరుగారుతుందని ఆరోపించాడు.పదకంలో జరుగుతున్న అవినీతిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి వున్నామని విచా రణ జరిపి నిజాలు వెలికి తీయాలని విజ్ఞప్తిచేశాడు. లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని ఆయన స్పష్టంచేశాడు.కావున ఇప్పటికైన తగు చర్యలు తీసుకోవాలని ఈసందర్బంగ కోరాడు.జాతీయ పంచాయతిరాజ్ దినోత్సవం సందర్బంగ వైసిపి పంచాయతి రాజ్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీందర్‌రెడ ఆదేశాలతో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి సూచనలతో ఈసమావేశం ఏర్పాటుచేయడం జరిగిందని రఘురామిరెడ్డి పేర్కొన్నాడు .ఈ కార్యక్రమంలో కలిగిరి మండల పార్టి అధ్యక్షుడు కాటం రవీందర్‌రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గ పంచాయ ఽతిరాజ్ వింగ్ అధ్యక్షుడు మల్లు రియాజ్‌రెడ్డి జలదంకి మండల వింగ్ కన్వీనర్ దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి ,కలిగిరి మండల వింగ్ అధ్యక్షుడు మారెళ్ల పద్మారెడ్డి,వింజమూరు మండల వింగ్ అధ్యక్షుడు ఖాజా రెడ్డి, దుత్తలూరు మండల వింగ్ అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి,కలిగిరి మండల సచివాలయాల కన్వీనర్ మాల్యాద్రిరెడ్డి ,మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పేరాల శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చినక్రాకలో విపిఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో కంటివైద్యశిబిరం

జలదంకి,ఏప్రేల్24,ప్రభాతవార్త: జలదంకి మండలం చినక్రాకలో శుక్రవారం వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం జరిగి ంది.స్థానిక సచివాలయ ప్రాంగణంలో నిర్వహి ంచిన శిబిరంలో పలు గ్రామాలనుంచి 315 మంది రోగులు హాజరయ్యారు.వైద్యబృందం వారికి కంటి పరీక్షలు నిర్వహించి 177మందికి అద్దాలు పంపిణి చేశారు. మిగతా వారికి మందులు అందజేశారు .ఈకార్యక్రమం ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ ఎన్ శంకర్ ఆద్వర్యంలో చేపట్టారు.

వేసవి వేడి నుంచి ఉపశమనం.. సచివాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం

కొడవలూరు,ఏప్రిల్ 24 ప్రభాతవార్త : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రం లోని సచివాలయం ఆవరణంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో వెంకట సుబ్బారావు చలివేం ద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొడవలూరు కూడలి ప్రధాన రహదారి కేంద్రంగా ఉండటంతో నిత్యం ప్రజలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారని, అలాగే వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలు వేసవి ఎండల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి, వేసవి దాహార్తిని తీర్చే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నసీమా, టిడిపి నాయకులు షేక్ జిలాని భాష, పంది శ్రీనివాసులు,షేక్ బాషి, కోవూరు వెంకీ, అంబాటి విజయ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా రుణాలు పొందాలి



కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పొదుపు గ్రూపులు ఒక ప్రణాళికాబద్ధంగా బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో శుక్రవారం ఏసీఎల్‌పీ యాక్షన్ ప్లాన్‌పై పొదుపు గ్రూపులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడమే కాకుండా వాటిని పూర్తిస్థాయిలో స్వయం ఉపాధిపై వ్యయం చేసి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు మురళి, రాము, తదితరులు ఉన్నారు.

హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం సురక్షితం

దగదర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త : సున్నంబట్టి జాతీయ రహదారి దగ్గర హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహన దారులను ఎస్సై జంపని కుమార్ ఆపి పలు సూచనలు చేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి తెలియజేశారు. అంతే కాకుండాఏమైనా జరగరాని ప్రమాదం జరిగితే వారిపై ఆధారపడిన కుటుంబాలు చిన్నా భిన్నమవుతాయని వారి కోసమైనా హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం మంచిదని తెలియజేశారు. ఇకపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వారికి చలానా కట్టవలసి వస్తుందని చెప్పారు. వీరితో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేసేందుకే

కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24వ తేదిన 73 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోకి వచ్చిందన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని పటిష్టం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులను ప్రోత్సహించడానికి ఏప్రిల్ 24వ తేదిన క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, అధికార వీకేంద్రీకరణ గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడమే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి నాయబ్ రసూల్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు ఉన్నారు.

వసతి గృహాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి

కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త : కోవూరులోని సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలో శుక్రవారం కోవూరు , కావలి ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని సంక్షేమాధికారులకు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో రానున్న విద్యా సంవత్సరంలో వంద మందికి తక్కువ కాకుండా విద్యార్థులు చేసేలా సంబంధిత సంక్షేమాధికారులు తగు చొరవ తీసుకోవా లన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ వసతి గృహాలు పూర్వ వైభవానికి వచ్చాయ న్నారు. ప్రతి సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం సురక్షితమైన నీరు అందిస్తున్నామన్నారు. ఇటువంటి మంచి వసతులు ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తల్లిదండ్రులు పరిశీలించి వారి బిడ్డలను వసతి గృహాల్లో చేర్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి సంక్షేమాధికారి వారివారి పరిధిలో తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు చేర్పించేలా శ్రద్ధ పెట్టాల న్నారు. సంక్షేమాధికారులతో పాటు కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

నవాబుపేటలో బ్రెయిన్ స్ట్రోక్‌తో డిగ్రీ విద్యార్థినీ మృతి

నవాబుపేట(రాపూరు), ఏప్రిల్24ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలోని నవాబుపేట దళితవాడకు చెందిన తలారి అంకమ్మ(20), బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై రెండు రోజుల క్రింతం మృతి చెందింది. విషయం తెలుసుకున్న పెంచలకోన దేవస్థానం ఫెస్టివల్ కమీటీ సభ్యులు చెన్ను తిరిపాల్ రెడ్డి శుక్రవారం నవాబుపేటలోని మృతురాలి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానిక పూలమాల వేసి నివాళులర్పించారు. రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న అంకమ్మ అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. భాధిత కుటుంబసభ్యులను పరామర్శించి వారికి రూ. 10 వేల నగదు ఆర్థిక సాయాన్ని ఆందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు ముక్తార్, కార్యదర్శి కూనిపోగు కన్నయ్య,సమయం ప్రసాద్, అకలివలస గ్రామ మాజీ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, నల్లవడ్ల రాధాకృష్ణా రెడ్డి, పరంధామి రెడ్డి, తదితరులున్నారు.

రాపూరు మండల ప్రత్యేకాధికారిగా షఫి అహ్మద్

రాపూరు, ఏప్రిల్24ప్రభాతవార్త : రాపూరు మండల ప్రత్యేకాధికారిగా ఏపీజీయల్ సహాయ సంచాలకులు ఎస్డీ షఫి అహ్మద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శుక్రవారం రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకోని మండల ప్రత్యేకాధికారిగా భాద్యతలు స్వీకరించారు. మండలంలో సమస్యల పరిష్కరంతో పాటు, మండల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పట్టాలపై గుర్తు తెలియని మహిళ మృతదేహం

బిట్రగుంట ఏప్రిల్ 24 ప్రభాతవార్త కావలి జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి శ్రీ వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషన్ ల మధ్య ఎగువ లైన్ లో కిలోమీటర్ నెంబర్ 218/57 పోస్టుల మధ్య సుమారు 50 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తు తెలియని మహిళ శుక్రవారం మరణించి ఉన్నదని,. సదరు మహిళ ఎర్రని జాకెట్, గ్రీన్ కలర్ లంగా, నల్లని బురక ధరించి ఉన్నది. దుస్తులను బట్టి ముస్లిం మహిళ గా అనుమానించడం జరిగింది. ఈ మహిళ ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సంఘటనపై కేసు నమోదు దర్యాప్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

చెరువు స్థలం ఆక్రమించి అక్రమంగా ఇళ్లు నిర్మించారంటూ ఫిర్యాదు

దగదర్తి,కఏప్రిల్24, ప్రభాత వార్త : దగదర్తి మండల ప్రాంతమైన కేకేగుంట చెరువు స్థలం మాజీ జడ్పీటీసీ ఆక్రమి ంచి ఇల్లు నిర్మిస్తు న్నారంటూ నాగళ్ళ తిరుపతి అనే వ్యక్తి శుక్రవారం తహసీల్దార్ లాజర స్‌కు ఫిర్యాదు అర్జీ ఇచ్చారు. నాగళ్ళ తిరుపతిరావు మాట్లాడుతూ ఆ చెరువుపై ఆధారపడి రైతులు ఎంతో మంది జీవిస్తున్నారని గతంలో రైతులందరూ కలిసి ఇరిగేషన్ డిపార్టుమెంట్ రెవెన్యూ డిపార్టుమెంట్ ఫిర్యాదు చేసిన అప్పట్లో కొంత మందికి నోటీసులు ఇచ్చి వదిలేశారని ఒక అయిదారు నెలల తర్వాత మళ్లీ యధావిధిగా కొనసాగుతుందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. చెరువు ల్యాండ్‌లో బిల్డింగ్స్ కట్టి కొంత మంది ఆక్రమణదారులు రెంటల్‌కి ఇచ్చుకుంటున్నారని వర్షం పడినప్పుడు కలుజుపోయేది లేక చెరువు తెగిపోయే పరిస్థితి ఉందని ఎన్ని సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినచూసి చూడనట్లు వదిలేస్తున్నారని వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీని మీద అధికారులు స్పందించకపోతే కలెక్టర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు.

ప్రెస్ ముసుగులో మోసాలు.. రెండు మండలాల్లో నకిలీ విలేకరుల దందా

కొడవలూరు,ఏప్రిల్ 24ప్రభాతవార్త: రెండు మండలాల్లో నకిలీ విలేకరులు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటూ విలేకరులు కొడవలూరు–విడవలూరు సీఐ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాల్లో ప్రభుత్వం గుర్తింపు లేని కొంతమంది వ్యక్తులు తమను విలేకరులమని చెప్పుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సీఐ దృష్టికి తీసుకువచ్చారు. ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలపై "ప్రెస్" బోర్డులు ఏర్పాటు చేసుకుని పలువురు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఈ విధంగా ప్రజలను మోసగిస్తూ, అధికారులపై ఒత్తిళ్లు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నకిలీ విలేకరుల చర్యల వల్ల నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న గుర్తింపు పొందిన విలేకరుల ప్రతిష్ట దెబ్బతింటోందని సీఐకి విన్నవించారు. కొందరు అధికారులను బెదిరిస్తూ తమ అక్రమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ పరిణామాలు జర్నలిజం వృత్తి గౌరవానికే కాకుండా, పరిపాలన వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని సీఐ దృష్టికి తీసుకువచ్చారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే నిజమైన విలేకరులు అన్యాయం ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అందువల్ల వెంటనే దర్యాప్తు జరిపించి నకిలీ విలేకరులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని విలేకరులు సీఐకి వినతిపత్రం ద్వారా విన్నవించారు.

హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, ఏప్రిల్ 24ప్రభాతవార్త : మానవుని శరీరానికి సంబంధించి అనేక వ్యాధులు నయం చేసే మందులు హోమియోలో ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ అన్నారు. కోవూరులోని సచివాలయం-3లో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రజలకు హోమియో వైద్యంపై అవగాహన కల్పించారు. గతంలో వచ్చిన కరోనా సమయంలో కూడా హోమియో మందులు అనేక వ్యాధులను నయం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి మందులు ఉన్న హోమియో వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాట్లు పరిశీలన

కోట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త వై సీపీసెంట్రల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ సభ్యులు పేర్నేటిశ్యాంప్రసాద్‌రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకుని మే 2వతేదీన కోట మండలం విద్యానగ ర్‌లోని బాలభారతి స్కూల్లో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించను న్నారు. ఆ మేరకు శుక్రవారం పేర్నేటి శ్యాంప్రసాద్‌రెడ్డి విద్యానగర్‌కు చేరుకుని బాలభారతి స్కూల్లో రక్తదాన శిబిరం ఏర్పాట్లు పరిశీలించారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వేణురెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, విన్నమాల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో అంతులేని అవినీతిపై పోరాటం

వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి ..పాదర్తి

కోట,ఏప్రిల్ 24 ప్రభాతవార్త జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథ కంలో రాష్ట్రంలో అంతులేని అవినీతి జరుగుతుందని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని వైకాపా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి, పాదర్తి రాధకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శుక్ర వారం కోట మండలం విద్యానగర్‌లోని తన నివాసంలో విలేకర్లతో మాట్లడారు.కూలీలకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో పేదల కడుపులు మాడి పోతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీరుపై ఆయన మండి పడ్డారు.అంతులేని అవినీతి అసమర్ద నిర్ణయాలతో గ్రామీణ ఆర్ధిక వ్యవస్ద దెబ్బ తింటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు ప్రభుత్వం అంతులేని అవినీతి పాల్పోడుతోందని ఆయన ఆరోపించారు .గ్రామీణ ప్రాంత ప్రజలుకు ఉపాధి హామీ పథకం ఒక వరంలాంటిదని పేర్కొన్నారు. గతంలో వైకాపా పాలనలో 25కోట్ల పనిదినాలు కల్పిస్తే నేడు 18 కోట్ల పనిదినాలు కల్పిస్తోందన్నారు. అంటే ఏడు కోట్ల పనిదినాలు తేడా ఉందన్నారు. ఏంతో చరిత్రాత్మక ఎంజీఎన్ఈజీఏను అత్యుత్తమంగా అమలు చేయటంలో మిగతా రాష్ట్రాలతోపోలిస్తే ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉందన్నారు.ఉపాధి హామీ కూలల పక్షాన వైకాపా పం చాయతీరాజ్ శాఖ పో రాటం చేస్తుందన్నారు. ఈ నెల 27 న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేయన్ను ట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట వేణురెడ్డి, ఇన్నమాల వెంకటాద్రి, రాంబాబు, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే అర్జీలు స్వీకరణ

గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కొంతమంది ప్రతిపక్ష నాయకులు పేద ప్రజలను రెచ్చగొట్టి సమస్యలు సృష్టిస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణం లోని పి 4 కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వ హించారు. పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకి అర్జీలు సమర్పించి తెలియజేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను మున్సిపల్ రెవెన్యూ విద్యుత్ శాఖల్లో పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందని తెలిపారు. కొన్ని ల్యాండ్ సమస్యలు కోర్టులో ఉన్నాయని కొంతమంది ప్రతిపక్ష నాయకులు పేద ప్రజలను రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తున్నారని అటువంటి వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని పేర్కొ న్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదన్, తాసిల్దార్ ఆర్.వి. ప్రసాద్, పలు శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బుచ్చి ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం శిబిరం

బుచ్చి ఏప్రిల్ 24 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాలలో హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ నేతృత్వంలో రక్తదాన శిబిరాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,రెవిన్యూ అధికారులు రక్తదానం చేశారు. కావలి బ్లడ్ బ్యాంకు డాక్టర్ విజయవాణి, డాక్టర్ పద్మజా,డాక్టర్ ప్రత్యూషా, డాక్టర్ మాలవిక పాల్గొన్నారు. డాక్టర్ యూసెప్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆయన సూచించారు. అలాగే హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండ రామిరెడ్డి మాట్లాడుతు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి మంచి చేసినట్లు అవుతుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్లు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన కమీషనర్‌ని కలిసిన వైసిపి కౌన్సిలర్లు

బుచ్చి ఏప్రిల్ 24 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ నూతన కమీషనర్ చిన్నబాబుని వైసిపి కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.వైసిపి కౌన్సిలర్ షేక్.షాహుల్,కౌన్సిలర్ షేక్.షకిలా బేగం ,మైనార్టీనాయకులు డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, కౌన్సిలర్ కంఠా అనంతమ్మ, కౌన్సిలర్ మోర్ల జయంతి,కౌన్సిలర్ యా నాదిరెడ్డి,వైసిపి నాయకులు మోర్ల భరత్ కమీషనర్‌కి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్బంగా మాట్లాడుతు మావార్డుల పరిధిలో జరిగే కార్యక్రమాలకు మమ్మల్ని ఆహ్వానించండని అన్నారు. మా వార్డుల పరిధిలో సమస్యలు కూడా పరిష్కరించాలని కోరారు.

కోటలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

ఎంపిడివో ఆర్.దీలిప్‌కుమార్

కోట,ఏప్రిల్ 24 ప్రభాతవార్త గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అని మహాత్మాగాంధీ ఉద్బోధించారని పల్లెలు అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తే ..దేశ అభివృద్ధి సాకారమవుతోందని ఎంపిడివో ఆర్ .దీలిప్‌కుమార్ చెప్పారు. శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయాల్లో పంచాయతీరాజ్ దినోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. దీలిప్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం,అధికారులు సహాకారంతో గ్రామసీమలను ప్రగతి పథంలో తీర్చుదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు.పంచాయతీల అభివృద్ధి, సూచిక సుస్దిర అభివృద్ధి, లక్ష్యాలు, మరియు స్వచ్ఛభారత్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని పంచాయతీల్లో డిజటల్ లావాదేలను నిర్వహించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.ఇక నుంచి పంచాయతీల్లో జరిగే ప్రతి సమావేశం అన్‌లైన్‌లో పొందపరచటం జరుగుతుందన్నారు.సచివాలయాలకు ప్రజలకు రాకుండానే నేరుగా మన మిత్ర యాప్ ద్వార సేవలు అందిచండం జరుగుతుందన్నారు.వాటాప్స్, గవర్నన్స్ ద్వార సర్టిఫికేట్లును సైతం పొంద వచ్చాని పేర్కొన్నారు. ఈ సమావేంలో కోట పంచాయతీ కార్యదర్శి రాజేశేఖర్,తదిరులు పాల్గొన్నారు.

సంగం చైర్మెన్ ను కలిసిన రాధాకృష్ణారెడ్డి

కోట,ఏప్రిల్ 24 ప్రభాతవార్త సంగం డైరీ చైర్మెన్ గుంటూరు జిల్లా పొన్నూరుశాసన సభ్యులు ధూళిపాల నరేంద్రను శుక్రవారం నెల్లూరు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకుడు తూపిలి రాధా కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మేనకూరుకు వచ్చిన సందర్బంగా ఆయనను రాధాకృష్ణారెడ్డికలిశారు. మేనకూరులో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయనతో పాటు రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రాధాకృష్ణారెడ్డి తమ కుటుంబంతో తారాకరత్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.

మే 14నుండి సింహపురి ఇంటర్నేషనల్ డాన్స్‌ఫెస్టివల్



నెల్లూరు,ఏప్రిల్24 ప్రభాతవార్త–విద్య మే 14 వ తేదీ నుండి రెండు రోజులపాటూ నగరంలోని స్థానిక పురమందిరంలో కేరళరాష్ట్రం కొచ్చిన్‌కు చెందిన సత్యాంజలి అకాడమీ ఆఫ్ కూచిపూడి డాన్స్ ఆధ్వర్యంలో సింహపురి ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్ 3వఎడిషన్‌ను నిర్వహించనున్నామని శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేత బయ్యావాసు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక విజయమహా ల్‌గేట్ సెంటర్‌లో ఓహోటల్‌లో విలేకరుల సమా వేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నగరానికి చెందిన అనుపమ మలయాల దర్శకుడు మెహన్‌ను వివాహం చేసుకుని కేరళలో స్థిరపడి కూచిపూడి నృత్యానికి అకాడమీని స్థాపించి వందల మంది శిష్యులకు శిక్షణ ఇచ్చారాన్నారు. నృత్యంపై ఆశక్తిఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతు ప్రఖ్యాత గురువు వెంపచి చిన్న సత్యం మెదటి తరం శిష్యురాలైనఅనుపమ తమ ప్రతిభతో దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందారని, ఆమే నత జన్మభూమిపై ఉన్న మక్కువతో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిచేందుకు ముందకు వచ్చారన్నారు. ఈ వేడుకల్లో దేశ నలుమూలలతోపాటూ విదేశాలనుండి కూడా కళాకారులు పాల్గొనటం జరుగుతుందన్నారు. ఆశక్తి ఉన్న కళాకారులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు 9495922768, 9496362768 నెంబర్‌కు కాల్‌చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డికే విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

నెల్లూరు,ఏప్రిల్24 ప్రభాతవార్త–విద్య డికే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో విద్యను అభ్యశిస్తున్న 81 మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్‌చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఆరులక్షల 96 వేల నగదును స్కారల్‌ఫిష్‌ల రూపంలో పంపిణీచేశారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమణారెడ్డి మాట్లాడుతు ఇంటర్‌లో బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు స్కారల్‌షిప్ పంపిణీ చేయటం సంతోషంగా ఉందని , అలాగే వసతి గృహాన్ని మరమ్మత్తులకు కూడా నిధులు సమకూర్చాలన్నారు.ఆర్ఐఓ టి.వరప్రసాద్,కృష్ణారెడ్డి, రాజేష్, షాహీల్ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ నిర్వహణకు పూరైన ఏర్పాట్లు

-జిల్లా వ్యాప్తంగా 19 కేంద్రాల ఏర్పాట్లు-పాల్గొననున్న 5404 మంది విద్యార్థులు

నెల్లూరు,ఏప్రిల్24 ప్రభాతవార్త–విద్య నేడు నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షకు అధికారుల అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహణకు 19 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయగా 5404 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొననున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణకు 200మందికి పైగా ఇన్విజిలేటర్స్‌లు వినియోగంచుకోనున్నారు. కాగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 9 గంటల కల్లా చేరుకోవాలని, 10 గంటల నుండి వారికి కేంద్రాలోనికి అనుమతించటం జరుగుతుందన్నారు. నిర్ణీత సమయానికి ఒక్క నిముషం ఆలస్యసైమా పరీక్షా కేంద్రాలోనికి విద్యార్థులను అనుమతించబోమని అధికారులు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలులో ఉందని స్పష్టంచేశారు. వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వబాలుర పాలిటెక్నిక్, దర్గామిట్టలోని ప్రభుత్వమహిళా పాలిటెక్నిక్, విఆర్ పిజీ కళాశాల, గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, డికే ప్రభుత్వ డిగ్రీ,డికె జూనియర్ కళాశాలలు, నార్త్‌రాజుపాలెంలోని వెంకటేశ్వర ఇంజనీరంగ్ కళాశాలలో రెండు కేంద్రాలు, ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు కేంద్రాలు, కావలి డివిజన్ రుద్రకోట ప్రభుత్వకాలిటెక్నిక్ కళాశాల, పిబిఆర్ విశ్వోదయ, కందుకూరు డివిజన్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గూడూరు లోని డిఆర్‌డబ్ల్యూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల , పొదలకూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందరూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మర్కులు తెచ్చుకోవాలని వారు కోరారు.

రైతులు కరవు నిరోధక పంటలు సాగు చేయాలి

కోట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ఎల్‌నినో నుంచి దేశాన్ని ఏలా కాపాడుకోవాలంటే ముందస్తు చర్యలు ,దీర్ఘకాలిక ప్రణాళికలు అసవరమని మండల వ్యవసాయాధికారి ఎం.సుచేంద్ర ప్రసాద్ అన్నారు. రెండోవ రోజు శుక్రవారం స్థానిక మహిళ సమాఖ్యలో ఆర్‌వైఎస్ఎస్ వ్యవసాయాశాఖ అధ్వర్యంలో మండల స్థాయి శిక్షణతరగతులు ఘనంగా ముగిశాయి ఈ సందర్బంగా వ్యవసాయాధికారి ఎం.సుచేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదు అవుతోందన్నారు. రైతులు కరవు నిరోధక పంటలు సాగు చేయాలని కోరారు. వర్షపు నీటి సంరక్షణ చెక్ డ్యాములు మైక్రో ఇరిగేషన్ పద్ధతులుతో కొంత వరకు రైతులు ఇబ్బందులు నుంచి బయటపడవచ్చన్నారు. భారతదేశానికి ఎల్‌నినో అతి పెద్ద సవాలు విసురుతుం దన్నారు. 1980 నుంచి ఎల్‌నినో సంవత్సరాల్లో వర్షాలు దాదాపు రెండు మూడింతలు సాధారణం కంటే తక్కువగా నమోదు అయిందన్నారు. ఇందు వల్ల మద్య నైరుతి ప్రాంతాలు ఎక్కవగా దెబ్బతిటున్నాయన్నారు. వాతావరణంలో వచ్చే అధిక ఉష్ణోగ్రత ఆరికట్టవచ్చుని వివరించారు ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిఇ ఐ.శ్రీనివాసుల, తిరుమల, పద్మ, విస్తరణ అధికారి సాయికుమూర్, వీఎఎ,ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయండి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆ దిశగా ప్రజలను చైతన్యం చేయాలని బీజేపీ జిల్లా అధ్య క్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డీఎస్ పరశు రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా పదాధి కారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ ఆశించిన స్థాయిలో పని చేస్తుందని అదే విధంగా మండల కమిటీలను కూడా పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టి పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. స్థానిక మండలాల కాలనీల్లో నెలకొన్న సమస్యలను జనతా వారధి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా మన్ కీ బాత్ కార్యక్రమంలో అందరూ పాల్గొనే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డీఎస్ పరశురాం మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఎస్సీ మోర్చా నేతలంతా అంకితభావంతో పని చేయాలన్నారు. ఎస్సీలకు ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఇటీవల ఇచ్చిన కార్యక్రమాలను ఎస్సీ మోర్చా నేతలు సమర్ధవంతంగా పని చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బొమ్మ శ్రీనివాసులు, ఎర్ర శ్రీను, జిల్లా కార్యదర్శిగా పత్తిపూడి వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కటకం మనోజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పులి విజయ భాస్కర్ తదితరులను నూతనంగా కమిటీలోకి తీసుకొని వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ అశోక్, బైరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పైడిమాని సృజన, గోల నరసింహులు, బాలకృష్ణ, రంగారావు, రామ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు గోరంత తవ్వకాలు కొండంత

అక్రమ గ్రావెల్ ను పరిశీలించిన కాకాణి

వెంకటాచలం ఏప్రిల్ 25 ప్రభాతవార్త ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తర లించి సొమ్ము చేసుకుంటు న్నకూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి కాకాణి రెడ్డి విమర్శలు గుప్పించారు. మండల పరిధిలోని కందలపాడు గ్రామంలో గ్రావెల్ గుంటలను కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమ్కి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్రమ గ్రావిల్ ఎక్కువయ్యాయన్నారు. కందలపాడు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములు పై సోమిరెడ్డి దోచుకోవటం దారుణం అన్నారు. అక్రమ మైనింగ్ పై ఆధారాలు స్వీకరించామని జిల్లా కలెక్టరుఎస్పీకి మైనింగ్ శాఖ అధికారులకు అందజేస్తామని దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కాగానే అక్రమం మైనింగ్ పాల్పడిన అధికారులు నాయకులు పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మామిడి చెట్లు నిమ్మ చెట్లు ధ్వంసం చేసి రైతులు పై అక్రమ కేసులు పెట్టి, పోలీసులు చేత అక్రమంగా తవ్వకాలు అడ్డుకున్న నాయకులపై కేసులు నమోదు చేయటం ఏమిటని ప్రశ్నించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమకు న్యాయం చేయాలని కాక అన్ని వేడుకున్నారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టపాసుల దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల- టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

నెల్లూరు కలెక్టరేట్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త నెల్లూరు నగరంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజిత వేజెండ్ల విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరం పెన్నా నది పొర్లు కట్ట సమీపంలో ఉన్న టపాసుల విక్రయ దుకాణాలు, తయారీ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. టపాసుల విక్రయానికి, తయారీకి వ్యాపారుల వద్ద లైసెన్సులను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలను స్వయంగా పరిశీలించారు. మంటలు ఆర్పే అగ్ని మాపక పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. వ్యాపారులు, తయారీదారులు నిబంధనలు తప్పకుండా పాటిస్తూ ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చిన్న పిల్లల ఉచిత గుండె వైద్య శిబిరం

నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త–వైద్యం కిమ్స్ కడల్స్ విభాగం కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని డైక్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన శుక్రవారం రోజు చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వాసుదేవ్ చిన్న పిల్లలకు గుండె వైద్య పరీక్షలు చేసి వారికి తగిన ఆరోగ్య సలహాలు, సూ చనలను వివరించారు. ఈ వైద్య ఋశిబిరంలో కిమ్స్ హాస్పిటల్ తరుపున డాక్టర్ ఆర్ భార్గవ్ నియోనాటాలజిస్ట్ , డాక్టర్ ఆర్ మురార్జి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ ఎం.వెంకట్ నవీన్ నియోనాటాలజిస్ట్, డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ, యూనిట్ హెడ్ సీఏఓ , డాక్టర్ శ్రీధర్ రెడ్డి మెడికల్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. జాతీయ ఆరోగ్య మి షన్ డైక్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఎంపీ సురేష్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 25 మంది చిన్న పిల్లలకు గుండెకు సంబంధించిన టుడి ఎకో, ఈసీజీ తదితర అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. జిల్లా వైద్యశాల ఆవరణలోని డైక్ సెంటర్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం జరిగింది. గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు శస్త్ర చికిత్సలు కూడా చేస్తామని కిమన్స హాస్పిటల్ యాజమాన్యం వారు తెలియజేశారు .ప్రభుత్వ వైద్యశాలలో చిన్న పిల్లలకు గుండెకు సంబంధించిన సూపర్ స్పెషాలిటీ సేవలను మా కిమ్స్ హాస్పిటల్ తరుపున అందించే అవకాశాన్ని కల్పించినందుకు ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

పంచాయతీ వ్యవస్థలో పనిచేయడం అదృష్టం

కోవూరు, ఏప్రిల్ 24ప్రభా తవార్త : కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శుక్ర వారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు, బిల్ కలెక్టర్లకు ప్రత్యేకంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రత్యేకాధికారి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. పంచాయతీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి విధి నిర్వహణలో అంకితభావం చూపిస్తున్న పారిశుధ్య కార్మికులను సకాలంలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్న బిల్ కలెక్టర్లను ఈ దినోత్సవం సందర్భంగా సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా దృష్టి పెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల చొరవతో పంచాయతీల్లో ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పిచ్చిక మధుసూదన్‌రావులు పలు సూచనలు చేశారు. సచివాలయ ఉద్యోగులు, ఉన్నారు.

జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల

నెల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త–వైద్యం జర్నలిస్టుల ఆరోగ్యం వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు . శుక్రవారం నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆరో గ్యంపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమనిపేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు చేర వేయడంతో పాటు సమాచారాన్ని అందరికీ చేరవేయడంలో , ప్రజ లకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం ద్వారా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు , అవసరమైన వైద్య సలహాలు సూచనలు అందించడం ప్రధాన ఉద్దేశం అని వివరించారు . శిబిరంలో గుర్తించిన ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్స అందించడంలో ప్రాధాన్య తనిచ్చి, జర్నలిస్టుల పట్ల వారి ఆరోగ్యం పట్ల వైద్య ఆరోగ్య శాఖ శ్రద్ధ వహించాలని సూచించారు . ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ కే. మాధవి మాట్లాడుతూ రక్త పరీక్షలలో కిడ్నీ,లివర్ సంబంధిత పరీక్షలతో పాటు లిక్విడ్ ప్రొఫైల్ షుగర్ , బీపీ తదితర పరీక్షలన్నీ నిర్వహించబడతాయన్నారు . సేకరించిన రక్త నమూనాలను బట్టి ప్రభుత్వ వైద్యుల సలహా మేరకు అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకునే వి ధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు . రక్త నమూనాలు ఇవ్వదలచిన జర్నలిస్టులు ఉదయం 7 గంటల నుండి ఖాళీ కడుపుతో వచ్చిరక్త , యూరిన్, శాంపిల్స్ అందించాలని ఆమె కోరారు . అంతేకాకుండా గతంలో ఏమైనా ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన రిపోర్టులను వెంట తీసుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిడి పి.వేణుగోపాల్ రెడ్డి , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు కోఆర్డినేటర్ డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు .

చేపల వ్యాపారంలో సిండికేట్ రాజ్యం!

-పిండిబడి ఉపాధ్యాయుడి నుంచి జిల్లాను శాసించే డాన్‌గా..
- చేపల వ్యాపారంలో సిండికేట్ రాజ్యం!
- ఒకరు ఇద్దరు పెత్తనం చేసే రైతులకు మాత్రం నిర్ణయించిన ధర ఇస్తాడు
- మిగతా రైతులకు రేటు తగ్గించి ఇస్తారు
- అక్రమ సంపాదన వల్ల ఒక్క రోజుకి లక్షల్లో ఆదాయం
- ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించాలి



తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సాధారణ పిండిబడి ఉపాధ్యాయుడిగా తన జీవితం ప్రారంభించి,నేడుజిల్లాలో ప్రభావశీలమైన చేపల వ్యాపారిగా మారి వివాదాస్పదంగా నిలిచాడు. మొదట అదనపు ఆదాయం కోసం చేపల వ్యాపారంలో అడుగుపెట్టినఅతను, ప్రారంభంలో చనిపోయిన చేపలతో వ్యాపారం మొ దలుపెట్టి క్రమంగా జిల్లాలో అగ్రస్థానానికి ఎదిగినట్లు సమాచారం. ప్రస్తుతం జిల్లాలో ఉన్న సుమారు 30మంది చేపల వ్యాపారులను తన ఆధీనంలోకి తీసుకుని, ఒక సిండికేట్‌గా వ్యవహరిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా మంచినీటి చేపల యూనియన్ నిర్ణయించిన ధరలను పట్టించుకోకుండా, రైతులకు తక్కువ ధరలు నిర్ణయించి చేపలు కొనుగోలు చేస్తున్నాడని బాధితులు చెబుతున్నారు. యూనియన్ నిర్ణయించిన ధర ప్రకారం రూప్ చందు చేపలు 110, గండి బొచ్చే చేపలు 117 ఉండగా, ఈ వ్యాపారి మాత్రం సిండికేట్ ద్వారా రైతులకు వరుసగా 100, 105 మాత్రమే ఇస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీనికి వ్యతిరేకంగా మాట్లాడిన రైతులను చేపలు పట్టకుండా అడుకోవడం, వేరే వ్యాపారులతో మాట్లాడితే వారిని కూడా బెదిరించడం వంటి చర్యలకు దిగుతున్నాడని రైతులు వాపోతున్నారు. ఈ విధంగా బెదిరింపులు, ఒత్తిడులతో వ్యాపారాన్ని తన కంట్రోల్‌లో ఉంచుకుని, భారీగా అక్రమ సంపాదన చేసి, జిల్లాలో ఒక"డాన్"లా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు గట్టిగా వినిపి స్తున్నాయి. తక్కువ సమయంలో భారీఆస్తులు ఎలా కూడబెట్టాడనే అంశంపై అధికారులు విచారణ జంపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులను మోసం చేస్తున్నందుకు అతనిపై కఠినచర్యలు తీసు కోవాలని, అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వెంటనేస్పందించి,నిజానిజాలు వెలికితీసి రైతులకు న్యాయంచేయాలని వారు కోరుతున్నారు.